ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
పరకాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం




తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అందుబాటులో ఉండి సేవ చేస్తా.. ఆదరించండి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 39 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 05 ఫిబ్రవరి 2026

# మణిపూర్ సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం




**ఇంఫాల్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**మణిపూర్ ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ఖేమ్‌చంద్ సింగ్ చేత.. ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రమాణ మిగతా2లో...

# లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

**- నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా**






# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

- ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు

**వేములవాడ,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి మిగతా2లో...

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

**సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి**
**మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా**
**రైతులకు గిట్టుబాటు ధరతో పాటు**
**రూ.500 బోనస్ ఇస్తున్నాం**
**తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్**
**తెలంగాణ తల్లి మన సోనియమ్మ**
**మిర్యాలగూడ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ మిగతా2లో...




# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

**కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా**
**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు మిగతా2లో...

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. మిగతా2లో...

# క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

**ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి**
**అవగాహన కోసం షార్ట్ ఫిల్మ్స్ తీస్తా**
**క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** క్యాన్సర్‌పై అందరి లోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు.శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి మిగతా2లో...

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో..

**తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని**
**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి

మిగతా2లో...



# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

- ఎస్సీ, ఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు.

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీన్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపు నిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యా యని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేద ని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు.

# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

## • ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కళ్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కళ్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కళ్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

**ఖమ్మం,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్ధిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.

# మణిపూర్ సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే ఎల్.డిఖో డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గతేడాది మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను ఇవాళ(ఫిబ్రవరి 04న) ఎత్తివేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆ వెంటనే ముఖ్యమంత్రిగా యుమునాం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ సింగ్‌ను ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఎన్నుకున్నారు. 2023లో మే మాసంలో జాతుల మధ్య ఘర్షణల కారణంగా మణిపూర్ రాష్ట్రం అట్టుడికింది. దాంతో 250 మందికి పైగా ప్రజలు మరణించారు. వేలాది మంది రాష్ట్రం విడిచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆ తర్వాత అంటే.. ఈ ఘర్షణలు చోటుచేసుకున్న దాదాపు తొమ్మిది నెలల అనంతరం బీరెన్ సింగ్.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంకోవైపు ప్రస్తుత సీఎం ఖేమ్‌చంద్ సింగ్.. 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించారు. బీరెన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని మైతేయిలు, కుకీలు, నాగాలతో ఖేమ్‌చంద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఆయనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది. దీంతో విపక్ష సభ్యులు పార్లమెంటు మెట్ల వద్ద ప్లకార్డులతో నిరసనకు దిగారు. మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే మళ్లీ గందరగోళం తలెత్తింది. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు సభలో సమాధానం ఇస్తానని కేంద్ర మంత్రి పీయూష్ గెయల్ చెప్పడంతో సభ రెండోసారి వాయిదా పడింది. తిరిగి 2 గంటలకు సభ ప్రారంభం కాగానే పీయూష్ గోయల్ మాట్లాడుతుండగా.. 8 మంది ఎంపీలను సమావేశాల నుంచి బహిష్కరించడంపై స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలకు సభ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభమై మోదీ ప్రసంగించాల్సి ఉండగా దీనికి ముందే స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో..

(మొదటి పేజీ తరువాయి)

మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమీషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

(మొదటి పేజీ తరువాయి)

లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం




**పరకాల, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (NSS) ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బేతి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది శరీరంలోని వివిధ అవయవాలకు సోకే ప్రమాదకర వ్యాధి అని, దీనిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకొని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ ఎలా వస్తుంది, దాని లక్షణాలు, నివారణ చర్యలపై సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విషయాలను తమ కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు తెలియజేసి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. NSS ప్రోగ్రాం ఆఫీసర్ . ఏ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. మల్లయ్య, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ రామకృష్ణ, ఆర్. మహేందర్ రావు, డా. జి. పావని, డాక్టర్ టీ కల్పన ఎం. సమ్మయ్య, డాక్టర్ ఏ రమేష్ డా. కె. జగదీష్ బాబు, ఎస్ రాజశ్రీ డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్ జి. స్వప్న, సంజయ్ కుమార్ ఏ అలేఖ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్సిటీ - TCS iON ప్రోగ్రాంతో విద్యార్థులకు విస్తృత అవకాశాలు

**- డైరెక్టర్ ప్రొ. రబింద్రనాథ్ సోలమన్**

**- కేడీసీ కళాశాలలో TCS iON - జాబ్ అఛీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌పై అవగాహన**

**వరంగల్ , ఫిబ్రవరి 04, (పిసిడబ్ల్యూ న్యూస్):** డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ – TCS iON జాబ్ అఛీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు విస్తృత అవకాశాలను కల్పనచనుందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జువీ==జ డైరెక్టర్ ప్రొ. రబింద్రనాథ్ సోలమన్ పేర్కొన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపిందించిన "TCS iON – జాబ్ అఛీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్" పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు దేశంలో ఎక్కడా లేని విధంగా దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు TCSI ONతో డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో చదివే విద్యార్థులను మొదటి సెమిస్టర్ నుంచే కార్పొరేట్ కంపెనీలకు అవసరమయ్యే విధంగా తీర్చిదిద్దుతూ, ప్రపంచ వ్యాప్తంగా పలు కార్పొరేట్ సంస్థలలో అవకాశాలను అందిపుచ్చుకునేలా ఈ కోర్సును ప్రత్యేకంగా రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కోర్సును డిగ్రీ చదువుతూనే ఏక కాలం లో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. దూర విద్యా విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ మూడు సంవత్సరాల ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత టీసీఎస్ ఆధ్వర్యంలో సుమారు మూడు వేలకు పైగా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను పొందుతారని వివరించారు. కెరీర్ వృద్ధి, స్కిల్స్ పెంపొందించడం, ఆంగ్ల భాషపై పట్టు వచ్చేలా వర్క్‌షాప్‌లతో పాటు, క్యూరేటెడ్ వీడియో కంటెంట్, క్విజ్‌లు మరియు ప్రాక్టికల్ సెషన్‌ల ద్వారా విద్యార్థులు ప్రయోజనం పొందుతారని వివరించారు. కోర్సు పూర్తయిన తర్వాత, యూనివర్సిటీ, ౦జూ అయాన్ నుండి పరిశ్రమ–గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందుకు ౦టారని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూనివర్సిటీ అనేక సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకుందని అందులో భాగంగా wehub, RASCI, శ్రీ రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ వంటి సంస్థలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్సిటీ ప్లేసుమెంట్ అధికారి డా. పి. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి, నైపుణ్య – శిక్షణ కార్యక్రమాలతో విద్యార్థులకు రానున్న రోజుల్లో



పలు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నామని వివరించారు. ప్రొ. ఘంటా చక్రపాణి వీసీ గా పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత విద్యార్థులకు ఉపాధి కల్పించేలా అనేక సరికొత్త కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకొని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేడీసీ ప్రిన్సిపాల్ ప్రొ. శ్రీనివాస్ మాట్లాడుతూ TCS iON – అంబేద్కర్ విశ్వవిద్యాలయ భాగస్వామ్యంతో విశ్వవిద్యాలయ విద్యార్థుల భవిష్యత్తులో ప్రతిభావంతులై ప్రఖ్యాత కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కౌన్సెల్లర్స్, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి సేవ చేస్తా.. ఆదరించండి

**సమస్యల పరిష్కారమే నా ఏకైక అజెండా**

**ప్రచారంలో విశేష స్పందన**

**17వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయం కనపర్తి శ్యామల రాజకుమార్**





**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కనపర్తి శ్యామల రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శ్యామల గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి, కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 17వ వార్డులోని పలు కాలనీలు, వీధుల్లో పర్యటించిన శ్యామల రాజకుమార్ ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవితంలో అజెండా అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్యామల రాజకుమార్ మాట్లాడుతూ నేను మీ మధ్యే ఉండే మనిషిని అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. 17వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం. ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిచి, వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాను అని అన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన శ్యామల రాజకుమార్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు పేరుతో ప్రజలను మభ్యపెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. సంక్షేమం కాగితాలకే పరిమితమైంది అని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు మోసం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో వారికి బాగా తెలుసు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని శ్యామల రాజకుమార్ కొనియాడారు. "కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు వంటి పథకాలు ప్రజల జీవితాలను మార్చాయి. అదే అభివృద్ధి పంథాను కొనసాగించాలంటే గులాబీ జెండాకు ఓటు వేయాలి అని పిలుపునిచ్చారు. 17వ వార్డుకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతనను గెలిపిస్తే 17వ వార్డుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళ్తానని శ్యామల రాజకుమార్ హామీ ఇచ్చారు. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపేదలకు ప్రభుత్వ పథకాల పూర్తి లబ్ధి ఇవన్నీ అమలు చేస్తానని తెలిపారు. 17వ వార్డులు క్లీన్ అండ్ గ్రీన్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందనశ్యామల రాజకుమార్ చేపట్టిన గడపగడప ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించారు. మన సమస్యలను వినే నాయకుడు కావాలి. మన మధ్యే ఉండే వ్యక్తి కావాలి అంటూ ఓటర్లు తమ మద్దతు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు, మాజీ జడ్పీటీసీ మేకల కృష్ణ సహాయ సహకారాలతో గులాబీ గెలుపు ఖాయం అని అంటున్నారు. మొత్తంగా 17వ వార్డులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, గులాబీ జెండా ఎగరడం ఎవరూ ఆపలేరని శ్యామల రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో కారు గుర్తుపై భారీ మెజారిటీతో గెలిచి, వార్డును అభివృద్ధిలో ముందంజలో నిలుపుతానని స్పష్టం చేశారు.



# 14 నుంచి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**• ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్**





**హైదరాబాద్, ఫిబ్రవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల14వ తేదీ నుంచి మార్చి1వ తేదీ వరకు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షులు, సంఘ సేవకులు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ లతో కలిసి బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న అంకురార్పణ, 15న మహాశివరాత్రి, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, 18న తెప్పోత్సవం, 20న రథోత్సవం, 21న బండ్లు తిరుగుట, 22న వసంతోత్సవం, త్రిశూలస్నానం, నాగవెల్లి, 23న పవళింపు సేవ, 27న శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం, మార్చి 1న పదహారు రోజుల పండుగ జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన 4వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణల నేతృత్వంలో బ్రహ్మోత్స ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. నర్రా దేవేందర్. కొండూరు వినోద్ కుమార్, విజయ్. ఆనంద్, చిత్రంజన్, హరిబాబు, కె. దేవేందర్, కె.రమణ, కె.చంద్రుడు, సతీష్ కుమార్, సాయి కిరణ్, కిషోర్, విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, తదితరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**• అభ్యర్థి కడవ నవీన్ కుమార్ జోష్యం • 25వ వార్డులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ 25వ డివిజన్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని ఆ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడవ నవీన్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు. బుధవారం 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కడప నవీన్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అదే తన విజయానికి ప్రధాన బలం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, గెలుపొందిన వెంటనే డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే 25వ డివిజన్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలకు లభిస్తున్న సంక్షేమ ఫలితాలే ఈ ఎన్నికల్లో స్పష్టమైన విజయాన్ని అందిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్ సన్మానం



**ఉప్పల్ ఫిబ్రవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులుఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఆయన కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్, ఈ సందర్భంగా మాట్లాడుతూసమాజంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యతాయుతమైన పాత్రను మీడియా నిర్వహిస్తోంది. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చేలా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యత విషయంలో మీడియా కీలకంగా వ్యవహరించాలి. ఉప్పల్ ప్రాంతంలో శాంతిభద్రతలు, ప్రజా సంక్షేమానికి సంబంధించి మీడియా నుంచి ఎల్లప్పుడూ సహకారం అవసరం. ఈ క్లబ్‌కు కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తరపున ఎప్పుడూ పూర్తి సహాయ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతల ఇంటింటి ప్రచారం..






**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డ, మంకమ్మతోట ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాజిద్ ఆలీ గారిని గెలిపించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తాజోద్దిన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు పేద ప్రజలకు నేరుగా అందుతున్నాయని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేహాల్ అహ్మద్, మొహమ్మద్ కలిమొద్దీన్, సయ్యద్ కరీం, ఉల్ఫత్ నవీద్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ తనిఖీల్లో పట్టుబడిన వాహన దారుడుకి 30 రోజులు జైలు శిక్ష



**హన్మకొండ,ఫిబ్రవరి 04( పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11 వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, సదరు వ్యక్తిని (30)రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

## ఐబీఓ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుకు షేక్ ఎస్మాయిల్ ఎంపిక






**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) ప్రిన్సిపాల్ షేక్ ఎస్మాయిల్ ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ( ఐ బి ఓ) సంస్థ ద్వారా 202526 విద్యా సంవత్సరానికి గాను జిల్లా స్థాయి "ఐబీఓ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు" కు ఎంపికయ్యారు. ఈ అవార్డు ప్రదానోత్సవం మార్చి 11, 2026 (బుధవారం) న హైదరాబాద్, కింగ్‌కోటి లోని భారతీయ విద్యాభవన్ రాజాజీ సభాగృహం (ఏ.సి ఆడిటోరియం) లో నిర్వహించనున్న జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో జరగనుంది. విద్యార్థుల విద్యా ప్రతిభను పెంపొందించడంలో, క్రమశిక్షణ, విలువాధారిత విద్య మరియు నవీన బోధనా పద్ధతులను విజయవంతంగా అమలు చేసినందుకు ఈ గౌరవం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు షేక్ ఎస్మాయిల్ కు అభినందనలు తెలిపారు.

# కరీంనగర్‌లో ఐసీఏఐ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం







**● ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకోనున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా**

**కరీంనగర్,ఫిబ్రవరి04(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖ నూతన భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు పరిధిలో 35 గుంటల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ రామిడి సంతోష్, సీఏ యర్ర తిరుపతయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఐసీఏఐ జాతీయ అధ్యక్షులు సీఏ చరణ్‌జోత్ సింగ్ నందా ముఖ్య అతిథిగా హాజరై వేదమంత్రాల నడుమ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ ఉపాధ్యక్షులు సీఏ ప్రసన్న కుమార్ డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఏ ముప్పాల శ్రీధర్, సీఏ దయానివాస్ శర్మ, రఘునాథన్ పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చారు. దక్షిణ ప్రాంతానికి చెందిన సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, సీఏ మధుకర్ నారాయణ హిరేగంగే, సీఏ రాజేంద్ర కుమార్ పి, సీఏ శ్రీప్రియా కే తదితరులు హాజరై నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి, సీఏ గాండ్రెడ్డి శ్రీనివాస్, సీఏ బెక్కంటి అజయ్ కుమార్, సీఏ కారుకురి మల్లేశం, సీఏ మార్గం శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నూతన భవనాన్ని అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 1000 మంది చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు సిఏ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక సెమినార్ హాల్స్, కాన్ఫరెన్స్ రూమ్స్, శిక్షణ కేంద్రాలు, పరిశోధన సదుపాయాలు, సభ్యుల పరస్పర సమావేశాల కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని టెక్నాలజీ ఆధారిత శిక్షణా కార్యక్రమాలకు అనుకూలంగా భవనాన్ని రూపుదిద్దనున్నట్లు తెలిపారు. ఈ భవనం నిర్మాణం పూర్తయిన తరువాత కరీంనగర్ మాత్రమే కాకుండా పరిసర జిల్లాల సిఏ విద్యార్థులు, వృత్తి నిపుణులకు ఇది ప్రముఖ శిక్షణా కేంద్రంగా మారనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఏ రంగంలో నైపుణ్యా లను పెంపొందించేందుకు ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్రాంతానికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లు, సిఏ విద్యార్థులు, ఐసీఏఐ సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేసీఆర్ పాలనలో కొత్తగూడెం అభివృద్ధి స్వర్ణయుగం







**● మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ధీమా**

**కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో కొత్తగూడెం పట్టణం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, అన్ని రంగాల్లో అనూహ్యమైన అభివృద్ధి సాధ్యమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం 12వ డివిజన్ పాత కొత్తగూడెం, 25వ డివిజన్ సన్యాసీ బస్తీల్లో ఎంపీ రవిచంద్ర విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన టీవీ ఛానెల్స్ ప్రతినిధులతో మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో కొత్తగూడెం జిల్లా కేంద్రంతో పాటు మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటు జరిగిందని గుర్తుచేశారు. పట్టణంలో సుమారు రూ.500 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు వల్ల కొత్తగూడెం సుందర నగరంగా రూపుదిద్దుకుందని తెలిపారు. గత రెండేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న విధ్వంసంతో ప్రజలు పోల్చి చూస్తున్నారని, అందుకే కేసీఆర్ పాలన గొప్పతనాన్ని ప్రజలు స్వయంగా ప్రశంసిస్తున్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, నాయకులు కొట్టి వెంకటే శ్వర్లు, 12వ డివిజన్ అభ్యర్థి కేశంశెట్టి సుజాత, 25వ డివిజన్ అభ్యర్థి వేముల ప్రసాద్ బాబు, దివ్యాంగుడు వై. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**● హనుమకొండ జిల్లా భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో సామాజిక న్యాయ దినోత్సవం- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ,ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారం లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం (ధర్మసాగర్) లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజం లోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్య క్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.

# గంగుల కమలాకర్ నేతృత్వంలో ఘనంగా బీఆర్ఎస్ 66వ డివిజన్..

**● బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభం చేసిన బండ శ్రీకాంత్, చావరియ కరణ్ సింగ్...**







**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ (ఎంసీకే) 2026 కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో 66వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గంగుల కమలాకర్ అన్న గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్న గారు, ఎమ్మెల్సీ శ్రీ నారదాసు లక్ష్మణ రావు అన్న గారు, మాజీ సుడా చైర్మన్ శ్రీ జి.వి. రామకృష్ణ రావు అన్న గారు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, 66వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్, చావారియ కరణ్ సింగ్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు 66వ డివిజన్‌కు చెందిన పౌరులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, రానున్న ఎన్నికల్లో పార్టీకి ప్రజల మద్దతు మరింత బలంగా ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయ ప్రారంభంతో ఎన్నికల ప్రచారానికి మరింత ఊపొచ్చిందని తెలిపారు.



# ఖమ్మంలో అంగరంగ వైభవంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు




**రఘునాథపాలెం, ప్రతినిధి ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం పట్టణంలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామ ఉప సర్పంచ్ బానోతు శ్రీను ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హర్యాతండా గ్రామ ఉప సర్పంచ్ బానోతు శ్రీను నాయక్‌తో కలిసి తుమ్మల యుగంధర్‌తో కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యుగంధర్‌కు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు ఖమ్మం పట్టణంలో విశేషంగా ఆకట్టుకున్నాయి.

# దళిత సంక్షేమం బీజేపీతోనే సాధ్యం: ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన



**కరీంనగర్,ఫిబ్రవరి04(పిసిడబ్ల్యూ న్యూస్):** దళిత జాతి సంక్షేమం బీజేపీ తోనే సాధ్యమవుతుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కిసాన్ నగర్ పరిధిలోని దళిత సెగ్మెంట్ లైన 27,29,30 డివిజన్ లఅభ్యర్థులు అంబాల నవ్యశ్రీ, సోమిడి వేణు ప్రసాద్ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి నక్క సరిత సుభాషిణి తో కార్యాలయం లో మాట్లాడారు.బీజేపీ సారథ్యం లోని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత వర్గానికి జరుగుతున్న లబ్ది ని వివరించాలని సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పొందుతున్న వారిలో దళిత వర్గాలే ఎక్కువగా లబ్ది పొందుతున్నారనే విషయాన్ని ప్రచారం చేయాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా కార్పొరేషన్ మంజూరైన నిధుల గురించి తెలిపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక కార్యకర్తలు, ఎన్నికల సన్నాహక కమిటీ సభ్యులు తదితరులతో ఆమె సమావేశమయ్యారు.

# రామడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం..




**రామడుగు ఫిబ్రవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి సర్పంచ్ ఎండీ మోయిజ్ తరుపున మర్యాదపూర్వకంగా కలిసి గుడి నిర్మాణ వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ ముద్దుబిడ్డ, ఆదర్శ మోటార్స్ సంస్థ అధినేత బూరుగు సత్యనారాయణ గౌడ్ తన వంతు సహాయంగా గుడి నిర్మాణానికి రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ప్రత్యేక చొరవతో ఇప్పించిన సర్పంచ్ సేవలను గుర్తించి, గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రెసిడెంట్ మరియు సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా సర్పంచ్ సహాయ సహకారాలు తమ సంఘానికి అందాలని ఆకాంక్షించారు. దీనికి స్పందించిన సర్పంచ్ ఎండీ మోయిజ్, "మీ కుటుంబ సభ్యుడిగా, మీ బిడ్డగా ఎల్లప్పుడూ మీ వెంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ గోనేపెల్లి రాజయ్య గౌడ్, అనుపురం తిరుపతి గౌడ్, అనుపురం రాజయ్య గౌడ్, పూరేళ్ళా తిరుపతి గౌడ్, పూరేళ్ళా మనోజ్ గౌడ్, గోనేపెల్లి లాచయ్య గౌడ్ (మాజీ వ్యవసాయ డైరెక్టర్), గోనేపెల్లి దినేష్ గౌడ్, అనుపురం పరుశురాం గౌడ్, అనుపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 34వ డివిజన్లో ఎంఐఎం అభ్యర్థి తరపున యాసర్ అర్ఫాత్ ఎన్నికల ప్రచారం..




**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని బొమ్మకల్ విజయనగర్ కాలనీ సలఫీ నగర్ ప్రియదర్శిని కాలనీలో 34వ డివిజన్ ఏఐఎంఐఎం పార్టీ అభ్యర్థి ఖాజ మజారుద్దీన్ తరపున కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకుడు యాసర్ అర్ఫాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 34 డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన ఖాజా మజారుద్దీన్ పెద్ద ఎత్తున మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు మూడవ నెంబరు పతంగి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజారుద్దీన్ దబీర్, హైదరాబాద్ ఎంఐఎం నాయకులు జుబేర్, అసగర్, హసన్, రమీజ్, నవాజ్, ఫిరోజ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి**

**నాణ్యమైన విద్యతో ప్రభుత్వ గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ**




**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. విద్యతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం సామాజికఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, దాని నివేదికను ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు వెచ్చించి మౌలిక వసతులతో కూడిన విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తోందని, డైట్, కాస్మొటిక్ ఛార్జీలు తదితర సదుపాయాలను మెరుగుపరిచిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, అనేక ప్రైవేట్ పాఠశాలలకన్నా మెరుగైన ల్యాబ్‌లు, క్రీడా వసతులు గురుకులాల్లో ఉన్నాయని తెలిపారు. చదువు, క్రీడలు, ప్రతి కార్యంలో విద్యార్థులు తమ శక్తిని వంద శాతం వినియోగించాలని సూచించారు. విజయం వెంటనే రాదని, అనేక అడ్డంకులు, ఓటములను అధిగమించినప్పుడే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. రాబోయే పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకుని కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద, ఎంపిడీవో బి. సురేందర్, అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!




**శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!**

**ఏదులాపురం మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి**

**ఖమ్మం/ఏదులాపురం, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** "రాష్ట్రంలో మన ప్రభుత్వమే ఉందిడ మీ శ్రీనన్న కీలకమైన మంత్రిగా ఉన్నాడు. మీ ఆశీర్వాదాలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రావణ పాలనకు చరమగీతండ ప్రజా పరిపాలనకు శ్రీకారంపదేళ్ల 'రావణాసుర' పాలనకు రాష్ట్ర ప్రజలు ముగింపు పలికారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుందిడ అది లేకపోతే యుద్ధమే" అని హెచ్చరించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, పేదల ఇళ్లను విస్మరించి దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. హాస్టల్ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టలేని వారు నేడు నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. పార్టీ రంగులు కాదుడ పేదరికమే ప్రామాణికంఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాజకీయాలకు చోటు లేదని మంత్రి తేల్చిచెప్పారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారన్నది నాకు అవసరం లేదు. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలుడ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం" అని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇళ్ల పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీకే జీతాలు అమలు చేసి ప్రతి ఇంట్లో సంతోషం నింపామని చెప్పారు. పెద్ద కొడుకుగా బాధ్యత నాదిఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్‌మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలకన్నా పనిని చూసి ఓటేయాలని ప్రజలను కోరారు. డిపాజిట్లు కూడా రాకుండా బుద్ధి చెప్పాలి 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. 10వ వార్డు తుమ్మల బిక్షం, 11వ వార్డు పేరం వెంకటలక్ష్మి,28వ వార్డు నూకల రామ్మోహన్ రెడ్డి,29వ వార్డు వెంపటి ఉమ,30వ వార్డు కొట్టం శిరీషలను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ప్రజల మద్దతే ప్రమాణం సేవే రాజకీయం

**15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా యాస నాగమణి శ్రీకాంత్**

**మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆశీస్సులతో టికెట్ ఖరారు**



**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీలో 15వ వార్డు రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరిగాయి. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యాస నాగమణి శ్రీకాంత్‌కు బీఫామ్ ఇచ్చి టికెట్ ఖరారు చేసింది. ప్రజలతో నిత్యం మమేకమై, సేవనే రాజకీయంగా మార్చుకున్న నాయకుడికే అధిష్టానం అవకాశం కల్పించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పలు దఫాలుగా సర్వేలు నిర్వహించింది. ప్రజల్లో ఎవరికైతే నిజమైన ఆదరణ, నమ్మకం ఉందో, వారికే టికెట్ కేటాయించాలనే స్పష్టమైన విధానంతో అధిష్టానం ముందుకు సాగింది. ఈ సర్వేల్లో యాస నాగమణి శ్రీకాంత్ పేరు మొదటి నుంచే బలంగా వినిపించడంతో పాటు, ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించడంతో చివరకు టికెట్ ఆయనకే ఖరారైనట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యాస శ్రీకాంత్ ఎటువంటి పదవులు ఆశించకుండానే, గత కొన్ని ఏళ్లుగా తన వార్డునే తన ప్రపంచంగా భావించి సేవ చేయడం. చిన్న సమస్య అయినా, పెద్ద అవసరం అయినా, ఎవరు వచ్చినా కాదనకుండా స్పందించడం ఆయనకు అలవాటు. డ్రైనేజీ సమస్యల నుంచి తాగునీటి కొరత వరకు, రోడ్ల మరమ్మత్తుల నుంచి పేదల వ్యక్తిగత సమస్యల వరకుడ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సహకారంతో పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుని ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరికీ సమానంగా సేవ చేయడమే యాస శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా నిలిపింది. "మనవాడు" అనే భావనను ప్రజల్లో బలంగా నాటారు. అందుకే 15వ వార్డులో అనేక సందర్భాల్లో ప్రజలే స్వయంగా "యాస శ్రీకాంత్ కౌన్సిలర్‌గా ఉండాలి" అనే అభిప్రాయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఈ ప్రజాభిలాషే టికెట్ ఖరారుకు ప్రధాన కారణంగా మారింది. టికెట్ ఖరారైన వెంటనే వార్డులో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. "ప్రజల మధ్య తిరిగే నాయకుడికే అవకాశం రావాలి" అనే నినాదం వినిపించింది. తమ అమూల్యమైన ఓటు హక్కుతో యాస నాగమణి శ్రీకాంత్‌ను గెలిపించి, 15వ వార్డు అభివృద్ధికి భుజం భుజం కలిపి పనిచేస్తామని పలువురు ఓటర్లు ఈ సందర్భంగా తెలిపారు.



ఈ సందర్భంగా యాస నాగమణి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇన్నాళ్లు పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేశాను. నా సేవను గుర్తించి కాంగ్రెస్ పార్టీ నాకు అవకాశం కల్పించింది. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 15వ వార్డులో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాను అని స్పష్టం చేశారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. ప్రజల మద్దతు లేకుండా ఎవ్వరూ ఏమీ చేయలేరు. మీరు నా మీద నమ్మకం ఉంచి ఓటు వేస్తే గెలుపు ఖాయం. మీ మద్దతుకు తగిన రుణం తీర్చుకుంటాను. మీ సమస్యలే నా బాధ్యత అని ఓటర్లను ఆయన ఆత్మీయంగా కోరారు. తన విజయం వ్యక్తిగతం కాదని, అది 15వ వార్డు అభివృద్ధికి తొలి అడుగు అవుతుందని పేర్కొన్నారు. మొత్తానికి, సేవా నేపథ్యం, ప్రజల్లో పాతుకుపోయిన పేరు, పార్టీ పెద్దల ఆశీస్సులు ఈ మూడు కలసి యాస నాగమణి శ్రీకాంత్‌ను బలమైన అభ్యర్థిగా నిలిపాయి. రాబోయే ఎన్నికల్లో 15వ వార్డు ఫలితం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. ప్రజల మద్దతే గెలుపు దిశను నిర్ణయించనున్న నేపథ్యంలో, యాస శ్రీకాంత్ ప్రచారం మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఫామ్ అందజేసిన వారిలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, సోదరుడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పలువురు పాల్గొన్నారు.

# రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్: గాంధీభవన్‌లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం.

- జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగులు వాళ్లే బి.ఫాంలు పంచుతున్నారు.
- స్పీకర్ గారు అయినా మీ కళ్లకు కన్పించడం లేదా?
- స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా?
- ప్రజలారా ఓట్ల కోసం వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి.
- వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు ఎందుకు ఓటేయాలని అడగండి.
- మాకు భయపడి కేటీఆర్ సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారట.
- కేటీఆర్...నా జోలికొస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా.
- కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మి మోసపోతే 5 ఏళ్ల అరిగోస తప్పదు.
- సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్.





**కరీంనగర్,ఫిబ్రవరి04(పీసీడబ్ల్యూ న్యూస్):** భారీ ఎత్తున తరలివచ్చిన జనం కార్యకర్తల జోష్ తో సిరిసిల్లలో ఎన్నికల సందడి. ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఆయా ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాల్లేవంటూ శాసనసభ స్పీకర్ తీర్పు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. "స్పీకర్ సార్ మీరు నిజాయితీ పరులు. మీపై కాంగ్రెస్ ఒత్తిడి తెస్తోంది. ఎందుకంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలు గాంధీభవన్ లోనే సంసారం చేస్తున్నరు. జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగ్ లు పెడతారు. వాళ్ల చేతికే బి.ఫాంలు ఇస్తరు. కళ్ల ముందే ఇవన్నీ కన్పిస్తున్నా పార్టీ మారినట్లు ఆధారాల్లేవని కేసు కొట్టివేయడం దారుణం."అని విమర్శించారు. ఇలాంటి తీర్పులతో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందన్నారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిపై మచ్చ పడి చరిత్ర హీనులు కావొద్దని కోరారు. ఈ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలున్న నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి "మీ నియోజకవర్గంలో ఓట్ల కోసం వస్తున్న మీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో అడగండి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేయాలి? ఏ అభ్యర్థిని గెలిపించాలని నిలదీయండి. ఒక పార్టీ నుండి గెలిచి ఇంకో పార్టీ కండువా కప్పుకుని గెలుపు కోసం ఎందుకు పనిచేస్తున్నారో అడుగడుగునా నిలదీయండి""అని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పతోపాటు పార్టీ జిల్లా నేతలు, బీజేపీ పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి తరలి వచ్చిన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నారంటే మాకు భయపడి కేసీఆర్ కొడుకు సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నడట. ఆ డబ్బులు మనవే. తీసుకోండి. ఓట్లు మాత్రం పువ్వు గుర్తుకు వేసి బీజేపీకి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని అప్పగించండి.మొన్నటిదాకా సిరిసిల్ల మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కు అప్పగిస్తే ఏం జరిగింది? వానొస్తే గల్లీలన్నీ మునిగిపోతున్నయ్. ఆఖరికి జిల్లా కలెక్టరేట్ కూడా మునిగిపాయే. పడవల్లో, ట్రాక్టర్లలో పోవాల్సిన దుస్థితి.మురికి నీటి శుద్ధి ప్లాంట్ పేరిట పద్మనగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మిస్తే ఏమైంది? మురికి కాలువ నీళ్లన్నీ ఊళ్లకు వస్తున్నయ్. తలకాయ ఉన్నోడు ఎవడైనా అట్ల చేస్తరా?వస్త్ర పరిశ్రమ మొత్తం సిరిసిల్లలో ఉంటే నూలు (యారన్) డిపోను వేములవాడలో పెడతారా ఎవరైనా? డిపో ఈడ పెడితే వాళ్ల కమీషన్లన్నీ తెలుస్తదని ఆడ పెట్టిర్రు. ప్రతి కిలో పై కాంగ్రెస్ నేతలు కమిషన్లు దొబ్బుతున్నారు.కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్లలో ఒక్కటంటే అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదు. సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు లాంటి మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ విఫలమైంది. సుందరీ కరణ పేరిట సిరిసిల్ల కొత్త చెరువును కూడిక చేయకుండా, మధ్యలో ఐలాండ్ నిర్మించి దాని నీటిలో సామర్థ్యాన్ని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తగ్గించింది. కొత్తచెరువు నీళ్లు కొద్దిపాటి వర్షానికి ఊర్లోకి వస్తున్నాయి. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకమే.ఇక టెక్స్టైల్ పార్క్ పరిస్థితి దారుణంగా ఉంది. పరిశ్రమలు మూతపడ్డాయి. 220 యూనిట్లు నడవాల్సి ఉంటే ఇప్పుడు, పది షెడ్లలో పని ఉంది. 200 షెడ్లు మూతపడ్డాయి. నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయి. సిరిసిల్ల పట్టణంలో రఘుడు, చందంపేట, ముష్టి పెల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూరు, సర్దాపూర్ వంటి ఏడు శివారు గ్రామాలను బలవంతంగా సిరిసిల్లలో కలిపి, అక్కడి ప్రజలకు ఉపాధి హామీ లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.ఈ ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం నుంచి తప్పించి మళ్లీ గ్రామ పంచాయతీలుగా చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విస్మరించారు. పదేళ్లలో విలీన గ్రామాల్లో మురికినీటి సమస్య రోడ్ల సమస్య ఎప్పటిలాగే ఉంది. పైపెచ్చు ఇంటి పన్నులు ఇతర ట్యాక్స్ లు పెంచారు.జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పాత బస్టాండ్లో పార్కింగ్ స్థలం లేదు. సిరిసిల్లలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ లో కౌన్సిలర్ల అవినీతి కాంట్రాక్టర్ల అక్రమాలతో గత పాలన అవినీతిమ ఏమైంది.మరి బీజేపీ ఏం చేసిందని ఓటేయాలని మాట్లాడుతున్న వాళ్లకు నేను చెప్పే సమాధానమొక్కటే ఇప్పటి వరకు 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా ప్రతి ఒక్కరికి దాదాపు 29 కోట్లు ఇచ్చినం. అమ్రుత్ పథకం ద్వారా రూ.50 కోట్లు ఇచ్చినం. మేం ఇంత పెద్ద ఎత్తున పైసలిస్తే సక్రమంగా వినియోగించకుండా డబ్బులన్నీ వృధా చేస్తున్నరు. కమీషన్లు సంపుకుంటున్నరు. పైప్ లైన్ పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయినయ్.ప్రధానమంత్రి స్వనిధి ద్వారా ఈ సిరిసిల్ల పట్టణంలోని 11 వేల 737 మందికి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు 21 కోట్ల 52 లక్షలు ఇచ్చినం. స్వచ్ఛ భారత్ ద్వారా ఈ మున్సిపాలిటీకి రూ.44 లక్షలు ఇచ్చినం. సిరిసిల్లకు వరదల లెక్క కేంద్రం నిధులు తీసుకొస్తే సిరిసిల్లను వరదల్లో ముంచుతున్నరు. ఇదిగో బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తున్నా..చదువుకోండి. బీజేపీ రాష్ట్రంలో, ఈ మున్సిపాలిటీలో అధికారం లేకపోయినా కేంద్రం నుండి మోదీగారిని ఒప్పించి నిధులు తీసుకొచ్చిన.మేం అభివృద్ధి మాట్లాడుతున్నం. నా కోసం ఇక్కడి కార్యకర్తలు కష్టపడి పనిచేస్తున్నరు. మీ ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నరు. వాళ్ల కోసమే నేను వచ్చిన. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నా.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నీచ రాజకీయాలకు బుద్ధి చెప్పండి. వాళ్ల అవినీతి, కూడా కూడా అని అక్రమాలకు చెంపపెట్టుగా తీర్పు ఇవ్వండి. బీజేపీ అభ్యర్థుల దగ్గర పైసల్లేకపోవచ్చు. కానీ మీ కోసం కొట్లాడే దమ్ముంది? పైసలు రప్పించే తెగువ ఉంది? మేం మీ ప్రగతి గురించి, మీ బాగోగుల గురించి ఆలోచిస్తున్నారు.వాళ్లు అవినీతి, కమీషన్ల కోసం ఆలోచిస్తున్నారు. ఆలోచించి ఓటేయండి. కమలం పువ్వు గుర్తుకు ఓటేసిసిరిసిల్ల మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించాలని కోరుతున్నా.

---

# ఎములాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి: కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొస్తా...



● ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. ● కాంగ్రెస్ వద్ద నిధులే లేవు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ● బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు. ● ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలి. ● బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైంది ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు. ● అందుకే కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు. ● వేములవాడ తిప్పాపూర్ ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్. ● స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి. ● పోలీసులారా వెములాడ ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరిస్తుంటే వంతపాడతారా? ● మా రిక్వెస్ట్ ను చేతగానితనంగా భావిస్తున్నారా? ● ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా? ● మీ డీజీపీ, ఎస్పీనే ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది. ● బీజేపీ నాయకులు, సిబ్బందిపై దాడి చేసిన సిరిసిల్ల సీఐ క్రిష్ణ చేసిన ఓవరాక్షన్ పైనా కేంద్ర మంత్రి మండిపాటు. ● తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక. ● వేములవాడలోని నాంపల్లి, తిప్పాపూర్, మహంకాళి చౌరస్తా ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్.



**వేములవాడ,ఫిబ్రవరి04(పీసీడబ్ల్యూ న్యూస్):** వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీకి నయాపైసా ఇయ్యలేదని, అసలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసపూరిత హామీలతో ఓట్ల కోసం మీ ముందుకు వస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారని, ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని తాము కోరుకుంటుంటే... వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ నేతలను బెదిరిస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బెదిరింపులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆయనకే వంతపాడుతున్నారని అన్నారు. నా మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదని, డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుందని హెచ్చరించారు.వేములవాడ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నాంపల్లి, తిప్పాపూర్, వేములవాడ అంజనీ నగర్, మహంకాళి చౌరస్తా వద్ద జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ సిరిసిల్ల ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో బండి సంజయ్ చేసిన ప్రసంగలోని ముఖ్యాంశాలు...వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారు. నామినేషన్లు వేయకుండా ఇబ్బంది పెడుతున్నడు. 3 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామని పోలీసులను అడ్డుపెట్టుకుని బెదిరిస్తున్నాడట.పోలీసులకు నేను చెబుతున్నా మేం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చూస్తున్నం. కాంగ్రెసోళ్ల మాటలు విని శాంతి భద్రతల సృష్టిస్తే మీరే ఇబ్బందుల్లో పడతారు. వచ్చి వేములవాడలోనే కూర్చుంటా. మీ డీజీపీ, ఎస్పీ ఇక్కడికే రావాల్సి ఉంటుంది. నా రిక్వెస్ట్ చేతగానితనంగా భావిస్తే...ఏం చేయాలో మాకు తెలుసు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు.వేములవాడలో ఆగమశాస్త్ర సంప్రాదాయాలను పాటించకుండా అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నరు. రాతితో కట్టాల్సిన ఆలయాన్ని సిమెంట్ కాంక్రిట్ తో కడుతున్నరు. అసలు చేస్తున్నరో వాళ్లకే తెలవదు. గుడి నిర్మాణం పేరుతో కాంగ్రెస్ నేతలు మోసం చేస్తున్నారు. ఎములాడ రాజన్నను దర్శించుకునే సమ్మక్క సారలమ్మ జాతర భక్తులు అల్లాడిపోయారు. భక్తులు బాధలు వర్ణణాతీతం. రెండేళ్ల పాలనలో నయాపైసా అయినా ఈ మున్సిపాలిటీకి ఇచ్చారా? ఇయ్యలే. రెండేళ్లలో పైసా ఇయ్యనోడు. ఇగ మూడేళ్లలో ఏం చేస్తాడు? కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి. 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500 ఇచ్చారా? తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా? వాళ్లు ఏం చేశారని కాంగ్రెస్ కు ఓటేయాలి? అసలు కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర పైసలే లేవు. నన్ను కోసినా నయాపైసా రాదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మాట్లాడుతున్నడు. తెలంగాణకు తండ్రిలాంటి ముఖ్యమంత్రే చేతులెత్తేస్తే... ఇగ కాంగ్రెస్ కు ఓట్లు వేసి ఏం లాభం? అందుకే ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లాపట్టి నిలదీయండి. మీకెందుకు ఓటేయాలి? ఎట్లా అభివృద్ధి చేస్తారు? గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీయండి.మోదీ పేద కుటుంబం వచ్చారు కాబట్టే కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులిస్తున్నారు. ఎములాడకు 14, 15 ఆర్థిక సంఘం పేరుతో 16 కోట్ల రూపాయలు ఇచ్చినం. 4 కోట్లకుపైగా ఎంపీ లాడ్స్ నిధులిచ్చిన. 13 కోట్ల రూపాయలకుపైగా అమ్రుత్ పథకం కింద నిధులిచ్చిన. స్వనిధి కింద 4 వేల మందికిపైగా చిరు వ్యాపారులకు స్వనిధి కింద రూ.6 కోట్లకుపైగా నిధులిచ్చినం. పేద విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లు ఇచ్చిన. టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2 కోట్ల విలువైన అత్యాధునిక మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన.ఎములాడకు ప్రధానిని తీసుకొచ్చిన. మున్సిపాలిటీని అప్పగిస్తే ఎములాడకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తానని మోదీ నాకు చెప్పారు. ఆయన మాటకు మీకు చెబుతున్నా నిధులు ఇచ్చేది మోదీ... తెచ్చేది నేను. వడ్డించోడు మనోడైతే ఆఖరి బంతిలో అన్ని వడ్డీస్తారు. కాబట్టి నిధులిచ్చే, తెచ్చే బీజేపీకి ఓటేసి వేములవాడ మున్సిపాలిటీని మోదీకి అప్పగించాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి మోసం పోవద్దు. ఈనెల 11న జరిగే పోలింగ్ లో పువ్వు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి గెలిపించండి. మళ్లీ చెబుతున్నా. మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే..కేంద్రంనుండివరదలానిధులు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

---

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్షా**



**హన్మకొండ,ఫిబ్రవరి04(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో చేపట్టిన ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని వెరిఫికేషన్ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఇరవై పోలింగ్ కేంద్రాలలో 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో బీఎల్వోలు ఓటర్ల జాబితాను ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ చేస్తున్న ప్రక్రియపై వెరిఫికేషన్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ చేస్తున్న విధానం, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, వెరిఫికేషన్ అధికారులుగా పరిశీలించిన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయి లో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని వెరిఫికేషన్ అధికారులకు తెలియజేశారు. బీఎల్వోలు గా ఉన్నవారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారా లేదా పరిశీలించాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితాతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయడం లో బీఎల్వోలు కీలకంగా పని చేసేవిధంగా వెరిఫికేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలతో పాటు అదనంగా 80 పోలింగ్ కేంద్రాలలో ఈ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా అధికారులను కేటాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వెరిఫికేషన్ అధికారులు డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఇంచార్జి డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కో ఆర్డినేటర్ రజితా రాణి, డీఎల్పీవో గంగా భవాని, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డు కౌన్సిలర్‌గా బీఆర్ఎస్ తధ్యం

- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మైబాలి సాహెబ్ మహ్మద్
- ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరు మీద నడకేనని అభ్యర్థి మైబాలి సాహెబ్ మహమ్మద్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఎం, టిడిపి పార్టీలు బలపరిచిన 28వ వార్డు కౌన్సిలర్ గా పోటీచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మైబాలి సాహెబ్ మహమ్మద్ బిఆర్ఎస్, టిడిపి, కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటా కారు గుర్తుపై ఓటెయ్యాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైబాలి సాహెబ్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల పరిపాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తారన్న ఆరు గ్యారెంటీలను మరచి కమీషన్ల కోసమే మంత్రివర్గం పనిచేస్తుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి 28వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలనే ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సిపిఎం, టీడీపీ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడం కాయం

- తెలంగాణ తొలి ఉద్యమకారుడు ఇంచార్జ్ దిండిగల రాజేందర్

**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తెలంగాణ తొలి ఉద్యమకారుడు కల్లూరు ఇన్చార్జి దిండిగల రాజేందర్ అన్నారు. బుధవారం కల్లూరులో మున్సిపాలిటీ లో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని గడపగడపకు వెళ్లి ఓటర్లను కారు గుర్తుపై ఓటు వేసి 12వ వార్డు కౌన్సిలర్ ఎండి ఇస్మాయిల్ ను గెలిపించాలని రాజేందర్ అభ్యర్థించినారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇంచార్జ్ దిండిగల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు రెండు సంవత్సరాలు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అందరిని మోసం చేసి అధికారశీలోకి వచ్చిందని, ఎటువంటి అభివృద్ధి చేయలేదని, 6 గ్యారంటీలు పేరట అన్ని



వర్గాల ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఓట్లు అడగడానికి వస్తే ఇచ్చిన హామీలు అమలు చేసి ఓట్ల అడగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే ద్వారా గులాబీ జెండా ఎగర బోతుందని ఆయన అన్నారు. 12 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో రెండు కోట్లు విలువ గల స్థలం ఏర్పాటు చేసి 75 లక్షలతో శాధిఖాన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక పల్లె దావా ఖనాలు ఏర్పాటు చేశారని సెంటర్ సహకారంతో పోలేబంధి రోడ్లు పల్లె దావకాన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 12వ వార్డ్ కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కనగాల వెంకట్రావు, కోట ప్రభాకర్, కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్, ఎండి జాకీర్ (నవాబ్) షేక్ జానీ, రంజాన్, ఎస్ కే జానీ, చిన్న బుడే, మాడిశెట్టి బాలరాజు పలువురు పాల్గొన్నారు.

# 25వ వార్డులో ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం

- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అభ్యర్థి నాశబోయిన కనకయ్య



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 25వ వార్డులో కారు గుర్తుపై ఓటు వేయాలని సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాశబోయిన కనకయ్య బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను పోరాడి సాధించుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం చేసిన కెసిఆర్ పోరాటాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. అనేక హామీలు ఇచ్చి అమలు చేస్తామని ప్రజలను తప్పుదారి పట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసంచేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపనతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని నాశబోయిన కనకయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పాముకు పాలు పోశాం విషం కక్కింది

- కల్లూరు గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్
- 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి
- కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నా భుజాలపై మంత్రి స్పష్టం
- ఇది నా ఊరుడ నా గడ్డ.. నా బాధ్యత
- మొదటి విడతలోనే కల్లూరు అభివృద్ధికి 25 కోట్లు
- పగటి కలలు కంటున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కమ్యూనిటీ హాల్స్
- రైతులకు ఇబ్బంది లేకుండా లింక్ రోడ్ల అభివృద్ధి

**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయి వ్యాఖ్యలతో రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఆయన పిలుపునిచ్చారు. జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ పాముకు పాలు పోశాం అది విషం కక్కింది అని చిన్నపామైనా సరే పెద్దకర్రతో తల పగలగొడతాం అని వ్యాఖ్యానించడంతో సభ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రజల విశ్వాసాన్ని ద్రోహించే రాజకీయాలకు ఇకపై తావు లేదని ఆయన స్పష్టం చేశారు. నేను పుట్టి పెరిగిన ఊరు ఇది నా గడ్డ అని మంత్రి పొంగులేటి భావోద్వేగంగా మాట్లాడుతూ, నేను పుట్టి పెరిగిన ఊరు కల్లూరు ఇది నా గడ్డ ఈ ప్రాంతంలోని ప్రతి అంగుళం నాకు తెలుసనీ అన్నారు. కల్లూరులో ప్రతి సమస్య నాకు తెలిసినదే అని అన్నారు. కల్లూరు అభివృద్ధి తనకు రాజకీయ బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత కర్తవ్యమని, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. **అభివృద్ధికి భారీ ప్రకటన 25 కోట్లు** కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసంమొదటి విడతలోనే రూ.25 కోట్ల నిధులను మంజూరు చేస్తాను అని మంత్రి ప్రకటించారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనున్నాను అని ప్రజలను ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యర్థులపై రాజకీయ దాడిఎదురువర్గాలను ఉద్దేశించి మంత్రి తీవ్రస్థాయిలో స్పందిస్తూ, కొంతమంది పగటి కలలు కంటున్నారు కానీ ప్రజలే మీకు బుద్ధి చెబుతారు అని అన్నారు. మీరు ఈ పట్టణానికి ఇప్పటివరకు ఏం చేశారు ఒకసారి మీ మనసును మీరు ప్రశ్నించుకోండి అంటూ ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు. కల్లూరు మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. సామాజిక సమానత్వమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు, వ్యవసాయ భూములకు వెళ్లేలింక్ రోడ్లను అభివృద్ధి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. కల్లూరు అభివృద్ధి నా





వ్యక్తిగత బాధ్యత ఇది నా ఊరు నా గడ్డ నేను పుట్టి పెరిగిన గడ్డ. దీన్ని అభివృద్ధి చేయడం నా వ్యక్తిగత బాధ్యత అని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. కల్లూరును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పి నుండి కల్లూరు అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమై , తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, 20 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా ప్రారంభమైన లక్ష కుంకుమార్చన




**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 4 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం దిగుపల్లి గ్రామం వద్ద వెలసి ఉండు శక్తి క్షేత్రం శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శక్తి స్వరూపిణి అయినటు వంటి శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పూజలు నిర్వహించారు. డాలమెంటరీ హాలులో ఉత్సవ విగ్రహం ముందు 122 మంది దంపతులచే వేద పండితులు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తొలి రోజున అమ్మవారి ఆలయంలో విశేష రీతిలో పుష్పాలంకరణ నిర్వహించారు. ఆలయ ఈవో మరియు ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# వార్డు అభివృద్దే నా అజెండా అభివృద్ధి నా లక్ష్యం

- ఆదరించండి.. అభివృద్ధిని మీ ముందుంచుతా
- 18వ వార్డు అభివృద్ధికి యువ నాయకుడి తొలి అడుగు
- మాజీ ఎమ్మెల్యే సండ్ర నాయకత్వమును బలపరచండి
- బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెండకంటి రామకృష్ణ

**కల్లూరు, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలకు సేవ చేయటానికి ఒక్క అవకాశం ఇవ్వండి. ఆదరించండి, అభివృద్ధిని మీ ముందుంచుతా అనే నినాదంతో కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 18వ వార్డు నుంచి యువ నాయకుడు పెండకంటి రామకృష్ణ ప్రజల ముందుకు వచ్చారు. సీపీఎం పార్టీ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆయన బరిలో నిలవడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది. సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన పెండకంటి రామకృష్ణ, పట్టణంలో న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేతగా ప్రజలకు సుపరిచితుడు. సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరుడిగా రాజకీయ రంగంలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్న వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. వైద్య సేవలకే పరిమితం కాకుండా, సమాజంలో అవసరమైన ప్రతి సందర్భంలో ముందుండి సహాయ హస్తం అందించడం ఆయన ప్రత్యేకత. అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం, విద్యార్థులకు అవసరమైన సహకారం అందించడం, పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఈ సేవాభావమే తనను ప్రజాసేవ వైపు నడిపించిందని రామకృష్ణ చెబుతున్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు అయిన పెండకంటి రామకృష్ణ బీఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను



ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండి పనిచేస్తూ, నాయకత్వ లక్షణాలతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పాటు, వాటికి సాధ్యమైన పరిష్కారాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయగల సామర్థ్యం ఉన్న నాయకుడిగా పార్టీ శ్రేణులు ఆయనను అభివర్ణిస్తున్నాయి. అభివృద్ధితో పాటు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయాలన్నదే తన లక్ష్యమని రామకృష్ణ చెబుతున్నారు. వార్డు కార్యాలయం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటిని మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు పోరాడతానని హామీ ఇస్తున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు గౌరవం కల్పించే విధంగా తన కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న రామకృష్ణకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి అనే చెప్పాలి. వామపక్ష ఆలోచనలతో కూడిన సామాజిక న్యాయం, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి దృక్పథం కలగలిసిన నాయకుడిగా ఆయనను ప్రజల ముందుకు తీసుకెళు‌్తన్నామని పార్టీ నేతలు అంటున్నారు. రెండు పార్టీల శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నాయి. ఈ సందర్భంగా పెండకంటి రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజల ఆశలే నా అజెండా అభివృద్ధే నా లక్ష్యం. రాజకీయాలు నా కోసం కాదు, ప్రజల కోసం. ఒక్క అవకాశం ఇవ్వండి, 18వ వార్డును అభివృద్ధి పథంలో నిలబెడతాను అని అన్నారు. సీపీఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు 'కారు'పై తమ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. యువత ఉత్సాహం, సేవాభావం, అభివృద్ధి దృక్పథం కలగలిసిన నాయకుడిగా పెండకంటి రామకృష్ణను గెలిపిస్తే 18వ వార్డుకు కొత్త ఊపిరి వస్తుందని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా పనిచేసే నాయకుడు కావాలన్న ప్రజల ఆకాంక్షకు రామకృష్ణ ప్రతిరూపమని వారు అభిప్రాయపడుతు న్నారు. ప్రతినిత్యం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అడుగుజాడల్లో నడుస్తూన్న రామకృష్ణ ప్రజల మధ్యే ఉండి, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించే ఈ యువ నాయకుడికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో వేచి చూడాల్సిందే. అయితే ఒక విషయం మాత్రం స్పష్టండ 18వ వార్డు అభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్న పెండకంటి రామకృష్ణ ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. కారు గుర్తుపై ఓటేసి యువ నాయకుని గెలిపించి అభివృద్ధికి బాటలు వేద్దామని 18 వ వార్డు ప్రజలు కోరుతున్నారు.



# బోత్ ఆర్ నాట్ సేమ్: మా వాళ్లు గుణవంతులు వాళ్లు ధనవంతులు...

**- మా వాళ్లు మీ కోసం కొట్లాడి జైలుకు పోతే వాళ్లు కబ్జాలు చేసి జైలుకు వెళ్లారు.**

**- మేం కేంద్రం నిధులు తెచ్చినం... వాళ్ల తెచ్చిన నిధులను డైవర్ట్ చేశారు.**

**- వాళ్లు గెలిస్తే పన్నుల మోత మేం గెలిస్తే పన్నులు పెంచకుండా అభివృద్ధి చేస్తాం.**

**- ఎవరికి ఓట్లేసి గెలిపిస్తారో మీరే ఆలోచించుకుని తీర్పు ఇవ్వండి.**

**- బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే వరదల్లా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా...**

**- కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...**









**కరీంనగర్,ఫిబ్రవరి04(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదల్లా నిధులు తెచ్చే బాధ్యత తీసుకు వస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను గెలిపిస్తే మీ ఇండ్లలోకి వరద నీళ్లు వస్తాయే తప్ప అభివృద్ధి జరగదని అన్నారు. "బీజేపీ పక్షాన పోటీ చేసే అభ్యర్థులు గుణవంతులైతే... కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ధనవంతులు. మా వాళ్లు (బీజేపీ) మీ సమస్యలపై పోరాటం చేసి జైలుకు పోతే, ఆ పార్టీల నాయకులు కబ్జాలు, దోపిడీలు చేసి జైలు కెళ్లారు. బోత్ ఆర్ నాట్ సేమ్"అని తనదైన శైలిలో చెప్పారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని రాంనగర్ సత్యనారాయణ స్వామివద్ద తొలుత 46, 47 డివిజన్ల అభ్యర్థులు అఖిల్ గౌడ్, గాజె రమా శివరాం పక్షాన, అనంతరం కమాన్ చౌరస్తా వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో 38, 56, 57 డివిజన్ల అభ్యర్థులు దేవసాని సరస్వతి, తాటి ప్రభావతి, కొలిపాక రమ్యశ్రీ పక్షాన ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్ల బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, సీనియర్ నాయకులు నల్లాల ఓదేలు, ప్రమోద్ రావు, యువ క్రాంతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఇక్కడ రమా సత్యనారాయణ స్వామి టెంపుల్ నుండి సంతోష్ నగర్, పారమిత స్కూల్, జ్యోతి నగర్, భాగ్యనగర్ సాయిబాబా టెంపుల్ ఏరియా రోడ్లు హైమాస్ట్ లైట్ మొదలు ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులన్నీ స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించినవే...టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు, అవతల ఉన్న ఎల్ఎండి బైపాస్ రోడ్డును సైతం కేంద్రం ఇచ్చిన 30 కోట్లతో ఆధునికరించినం.ఇట జాతీయ రహదారి కనెక్టింగ్ రోడ్డు అటు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఇటు సిరిసిల్ల బైపాస్ రోడ్డు వరకు రూపాయల 10 కోట్ల కేంద్ర నిధులతోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కేంద్ర పైసలతోనే సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసినం.అమృత్ 1 ద్వారా కేంద్రం 132 కోట్లు ఇస్తే ఆ పైసలతోనే మార్క్ ఫెడ్ దగ్గర కొత్త రిజర్వాయరు ను నిర్మించినం. గతంలో డైలీ ఇంటికి నీళ్లు వచ్చేవి. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల దినం తప్పించి దినం నీళ్లు వస్తున్నయ్.కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే... ప్రతినిత్యం తాగునీటి సరఫరా అందిస్తాం.46 డివిజన్లో ఆశించిన అభివృద్ధి జరగలే. అఖిల్ గౌడ్ యాక్టివ్. అఖిల్ తోపాటు 47వ డివిజన్ అభ్యర్థిని గాజ రమను, 38వ డివిజన్ దేవసాని సరస్వతి, 56వ డివిజన్ తాటి ప్రభావతి, 57వ డివిజన్ కొలిపాక రమ్యశ్రీలను భారీ మెజారిటీతో గెలిపిస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేయిస్తా ఆదర్శంగా తీర్చిదిద్దుతాఇక్కడ సత్యనారాయణ ఆలయంలో అన్నీ రాజకీయాలే నడుస్తున్నయ్. పూజలు చేయనీయరు. ఆధిపత్య పోరుతో నలిగిపోతోంది. ఈ ఆలయానికి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. నేను కూడా రాలేదు. నేను మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించిన. అమ్మవారే అన్నీ. ఆ ఆలయానికి ఛైర్మన్ ఉండరు. హుండీలు ఉండవు. మేమంతా అమ్మవారి సేవకులే. ఆలయం కడితే చందాలు వసూలు చేయను. బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే సత్యానారాయణ స్వామి ఆలయం వద్ద ధ్వజ స్తంభం కట్టిస్తా. ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.ఈ కమాన్ నుంచి భారత్ టాకీస్ చౌరస్తా టవర్ సర్కిల్ రోడ్డు శాస్త్రి రోడ్డుకు వెళ్లే రోడ్డు రాజీవ్ చౌక్ రోడ్ల బాగైనంటే కేంద్ర నిధులతోనే గతంలో గణేష్ నగర్ అంబేద్కర్ స్టేడియం రోడ్డుపై వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిండే చినుకు పడితే గోస ఉండేది మరి ఇయాళ ఎట్లుంది?ఆ పక్కనున్న డ్రైనేజీని వెడల్పు చేసి పైన స్లాబ్ వేసి ఆధునికరించిన పైసలన్నీ కేంద్రానివే.38వ డివిజన్లో ప్రతిపాదనల దశలోనే ఆగిన కొన్ని పనులు. శ్రీనివాస్ థియేటర్ తోపాటు ఇంటర్నల్ రోడ్లు అవసరం. కొన్నింటికి బిల్లులు రాక ఆగినయ్. కలెక్టరేట్ నుంచి వచ్చే పెద్ద డ్రైనేజీ సమస్య దీంతోపాటు ఈ 3 డివిజన్లపై దృష్టి పెడతా...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల నుంచి ఒక్క పైస ఇయ్యలేదు. మేయర్ పీఠం అప్పగిస్తే కొన్ని నెలల్లోనే వాటిని పూర్తి చేయిస్తాం.మోదీ ప్రభుత్వం ఇచ్చిన 26 కోట్లతోనే అంబేద్కర్ స్టేడియాన్ని ఆధునీకరించినం. మోడ్రన్ షాపింగ్ కాంప్లెక్స్ కట్టినం పిల్లల కోసం బాస్కెట్ బాల్ కోర్టు, స్కేటింగ్ మైదానం, వాకింగ్ ట్రాక్ ను నిర్మించాం. ఇండోర్ స్టేడియాన్ని బాగు చేసినం. ఈ కమాను నుంచి హౌసింగ్ బోర్డ్ కాలనీకి అటు రాజీవ్ రహదారి వరకు, గోదావరిఖని బైపాస్ దాకా కేంద్ర నిధులతోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినం.బీఆర్ఎస్ అంటేనే భూ రాక్షసుల సమితి. వాళ్ల అధికారంలో ఉన్నంతకాలం కబ్జాలు చేసి దోచుకున్నరు. పదేళ్ల పాలనలో ప్రజలను జలగల్లా పీల్చుకుతిన్నరు. కనబడ్డ జాగాలను కబ్జా చేసిర్రు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంత దోచుకున్నరో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ దోచుకుంటున్నరు. కరీంనగర్ కార్పొరేషన్ కు మాత్రం నయాపైసా ఇయ్యలే. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయలే. కేంద్రం నుండి నేను మోదీ వద్దకు పోయి నీళ్ల కోసం రూ.136 కోట్లు తెచ్చిన. కరీంనగర్ అభివృద్ధి పనుల కోసం మరో రూ.50 కోట్లు తెచ్చిన. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్నులు పెంచుతారు. నల్లా బిల్లులు పెంచుతారు. అన్ని రకాల పన్నులు పెంచి ఖజానా నింపుకుంటరు. బీఆర్ఎస్ గెలిచినా ప్రయోజనం లేదు. కేంద్రం నుండి వచ్చిన పైసలను సంపుకుంటరు.కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. ఇంటి పన్నులు పెంచకుండా, నల్లా ఛార్జీలు పెంచకుండా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా దయచేసి అభివృద్ధిని మధ్యలో ఆగకుండా ఉండాలంటే బీజేపీని గెలిపించాలని కోరుతున్నా. ఈ ఎన్నికలు ధనవంతులకు, గుణవంతులకు మధ్య జరుగుతున్న పోరాటం. ధనవంతులను గెలిపిస్తే మీ పనుల కోసం వాళ్ల ఇండ్ల చుట్టూ వ తిరగాలి. మంచి గుణమున్న అభ్యర్థి నీ వెంట ఉంటే అభివృద్ధి జరుగుతుంది. అదే ధనమున్న వ్యక్తిని ఆదరిస్తే మరింత దోపిడీ జరుగుతుంది. గుణవంతులను గెలిపిస్తే వాళ్లు ఎప్పుడు మీ వెంట ఉంటూ సేవ చేస్తారు. గుణవంతులవైపు ఉంటారో.. ధనవంతుల వైపు ఉంటారో.. మీరే ఆలోచించుకోండి. వాళ్లది కాసుల ఆరాటం వాళ్ళది మాది ప్రజా సమస్యలపై పోరాడే ఆరాటం. వాళ్ల కబ్జాలు చేసి జైలుకు పోయినోళ్లు మా వాళ్లు మీ కోసం కొట్లాడితే జైలుకు వెళ్లినోళ్లు. ఎవరికి ఓటేస్తారో ఆలోచించి తీర్పు ఇవ్వండి.

# 20వ వార్డులో కాంగ్రెస్ ప్రచారం జోరు



**పరకాల, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ ఇన్‌చార్జి రవి యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజేశ్వరరావు, వార్డ్ సభ్యులు ఆవాల జార్జిరెడ్డి, రేండ్ల సంపత్, కొండపల్లి చందు, సాదు సర్వేశం, బొచ్చు శ్రీనివాస్, రఘువీరు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరకాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పాలన ఎంతో అవసరమని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే నాయకుడు పాలకుర్తి శ్రీనివాస్ అని తెలిపారు. గతంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 20వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి పాలకుర్తి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఓటర్లను నాయకులు విజ్ఞప్తి చేశారు.

# మండల కేంద్రంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**• మీ ఆరోగ్యం - మా బాధ్యత: ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి: సర్పంచ్ ఆరూరి నరేష్**





**మాడుగులపల్లి/ ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో నార్కట్పల్లి కామినేని హాస్పిటల్ వారు బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆర్రూరి నరేష్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యం చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కల్పించే ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులకు బి.పి, షుగర్ మరియు ఇతర సాధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.నార్కెట్పల్లి నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు రోగులను పరీక్షించి తగు సూచనలు చేశారు. ప్రత్యేకంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించగా పదిమంది కంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి, తిరిగి ఇంటికి చేర్చే ఏర్పాటులు కూడా హాస్పిటల్ వారు పూర్తి బాధ్యతలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ శిబిరం ద్వారా సుమారు 50 మంది రోగులకు పరీక్షలు మందులు జరిగింది. వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయి

**- 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బానోతు దివ్య**

**- 26వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బానోతు దివ్య విస్తృత ప్రచారం**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బానోతు దివ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ 26వ డివిజన్ లో కాంగ్రెస్ జెండా రెపరెప లాడడం ఖాయమని అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోతు దివ్య ధీమా వ్యక్తంచేశారు. బుధవారం 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా బానోతు దివ్య విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బానోతు దివ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అదే తన విజయానికి ప్రధాన కారణం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. కౌన్సిలర్ గా గెలుపొందిన వెంటనే డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే 26వ డివిజన్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దివ్య గెలుపును కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలకు లభిస్తున్న సంక్షేమ ఫలితాలే ఈ ఎన్నికల్లో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

